ప్రజాశక్తి

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఇవిఎం మిషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఓటు వేయటం ప్రతి పౌరుడి బాధ్యత

కలెక్టర్ దినేష్‌కుమార్

8లో

నేడు గ్రామీణ భారత్ బంద్

- వ్యవసాయ, పారిశ్రామిక రంగాల రక్షణ కోసమే..
- ఆందోళనకు సంయుక్త కిసాన్ మోర్చా నేతృత్వం
- అన్ని రైతు సంఘాలు, వ్యవసాయ కార్మికసంఘాలు, ట్రేడ్ యూనియన్ల మద్దతు

పారిశ్రామిక సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వ్యవసాయ పారిశ్రామిక రంగాలను కాపాడుకునేందుకు మళ్లీ దేశవ్యాప్త బంద్‌కు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు ఆందోళనకు దిగాయి. ఢిల్లీలోనూ రైతులు ఆందోళనలు తీవ్రతరం చేశారు. దశలవారీగా చేపట్టిన ఆందోళనలో భాగంగా శుక్రవారం నాడు సంయుక్త కిసాన్ మోర్చా నేతృత్వంలో గ్రామీణ భారత్‌బంద్ జరగనుంది. వామపక్షాలూ మద్దతు ప్రకటించాయి. గ్రామీణ భారత్ బంద్‌తో పాటు కార్మిక సంఘాలు పారిశ్రామిక సమ్మెకు పిలుపునిచ్చాయి. బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ కొద్ది రోజులుగా వివిధ రూపాల్లో సన్నాహక కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీలు, సమావేశాలు, సభలు పెట్టి కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల జరుగుతున్న అనర్థాలను ఆయా వర్గాల్లోకి తీసుకుపోయారు. ఒంగోలులో బంద్‌ను జయప్రదం చేయాలని మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రాలన్నింటిలో బంద్‌ను జయప్రదం చేయడానికి అన్ని రైతుసంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతుగా నిలిచాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను కాపాడుకోవడమే ఎజెండాగా సాగుతున్న దేశవ్యాప్త గ్రామీణ బంద్ ఇది. వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు స్వామినాథన్ కమిషన్ సూచించినట్లుగా ఉత్పత్తి ఖర్చుకు సగం అదనంగా కలిపి గిట్టుబాటు ధర నిర్ణయించాలని, దాన్ని చట్టబద్ధం చేయాలని రైతులు ఎప్పటినుంచో పోరాటం సాగిస్తున్నారు. దీనిపై కేంద్రం సరిగా స్పందించడం లేదు. ఈ డిమాండ్ కోసం జాతీయస్థాయిలో చారిత్రక పోరాటాలు సాగిన సంగతి తెలిసిందే.. దీంతో పాటు నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలనే మరో కీలక డిమాండ్ ఉంది. దీని వల్ల పారిశ్రామిక రంగం కుదేలవుతోంది. కార్మికులు ఈ పాటికే సాధించుకున్న హక్కులు కాలరాయబడతాయి. రోజుకు 8 గంటల పని అనేది ప్రశ్నార్థకం కానుంది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే క్రమంలో ఎదురయ్యే అవరోధాలు కూడా ఈ కోడ్ వల్ల పోతాయి. అంటే ప్రైవేటు లేదా కార్పొరేట్ కంపెనీలకు ఎటువంటి ఇబ్బందులూ ఉండవు. కార్మిక హక్కులు, చట్టాలు అనేవి రానున్న కాలంలో వినిపించకుండా ఇలాంటి కోడ్‌లను తెస్తున్నారు. వీటిని రద్దు చేస్తామంటున్నారే తప్ప చేయలేదు. ఇంకా జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని విస్తృతపరిచి రోజుకు రూ.600 కూలి దక్కేలా చేయాలని, జాతీయ పంటల బీమా పథకాన్ని రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా అమలు చేయాలనే డిమాండ్లతో గ్రామీణ బంద్ జరుగుతోంది. జిల్లాలో అన్ని మండలాల్లో బంద్ నిర్వహిస్తున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు అన్ని సంఘాల నేతృత్వంలో జరుగుతున్నాయని సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు వెల్లడించారు. జిల్లాలో సుబాబుల్‌కు గిట్టుబాటు ధర లేదన్నారు. జిల్లా డెయిరీని నాశనం చేశారన్నారు. సహకార రంగంలో ఉన్న డెయిరీని మూతేసి ఇప్పుడు అమూల్‌కు అప్పగించారన్నారు. దీని వల్ల డెయిరీకి ఏమీ మేలు జరగలేదన్నారు. పాల రైతులను ప్రైవేటు కంపెనీలకు అప్పగించారన్నారు. ఇంకా 2లో

లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయింపు

- త్వరలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం
- మేయర్ గంగాడ సుజాత



ఇళ్ల పట్టాలకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న మేయర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో 25 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. ఈ పాటికే అందుకు సంబంధించి రైతుల వద్ద నుంచి భూమిని సేకరించడం, రైతులకు డబ్బులు చెల్లించడం, కొనుగోలు చేసిన భూమిలో లే అవుట్ ఏర్పాటు చేయడం జరిగిపోయింది. లే అవుట్‌లలో బ్లాక్‌ల వారీగా ప్లాట్ల కేటాయింపు కార్యక్రమానికి కార్పొరేషన్ అధికారులు గురువారం శ్రీకారం చుట్టారు. మొత్తం 21 వేల పట్టాలకు సంబంధించి 2లో

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

సచివాలయ ప్రారంభోత్సవంలో కుల వివక్ష

- శిలాఫలకంలో బిసి సర్పంచ్ పేరు గల్లంతు
- పార్టీ ఇన్‌ఛార్జి ఆమంచి ప్రారంభించడంపై విమర్శలు
- ఎంపిడిఒకు సర్పంచ్ ఫిర్యాదు

6లో

త్వరలో టిడిపిలో చేరుతున్నాం..

చంద్రబాబును కలిసిన 'బాచిన'

8లో

చంద్రబాబు సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు

ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతాం..

- ఎన్ని ఆటంకాలు సృష్టించినా చంద్రబాబు సభను విజయవంతం చేస్తాం..
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

5లో

www.kimshospitals.com

KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES

మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?



12 సంవత్సరాల అపారా అనుభవము కలిగిన బృందం

డా. నరేంద్రనాడ్ మేడా వారి వైద్య బృందం నుండి

డా॥ అజయ్. బి. మోసూర్

M.S General Surgery, DNB Vascular Surgery
Consultant Vascular & Endovascular Surgeon
KIMS Hospitals, Secunderabad.

తేది : 18-02-2024 ఆదివారం

కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు

ఉ॥10గం॥ నుండి సా॥ 4గం॥. వరకు అందుబాటులో ఉంటారు

వివరములకు: 77999 80904, 70958 78686

నేడు గ్రామీణ భారత్ బంద్

(మొదటిపేజీ తరువాయి)

పొగాకు, శనగ వంటి వాణిజ్య పంటలకూ గిట్టుబాటు ధర ల్లేవన్నారు. జిల్లాలో ఇప్పటికీ పారిశ్రామికంగా అభివృద్ధి లేనందున ఉపాధి కోసం వలసలు పోతున్నారన్నారు. వీటిని నియంత్రించాల్సి ఉందన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు పంటల బీమా పథకాలు సక్రమంగా అక్కరకు రావడం లేదన్నారు. కంపెనీల ప్రయోజనాలకు అనుగుణంగానే నిబంధనలు ఉంటున్నాయన్నారు. ఈ సమస్యలపై పిలుపునిచ్చిన గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని చుండూరి రంగారావు కోరారు. బంద్, సమ్మెలో భాగంగా శుక్రవారం ఉదయం ఒంగోలు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శన ఉదయం 10.30 గంటలకు కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ నుంచి ప్రారంభమై ఆర్టీసి బస్టాండ్, అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, ట్రంకురోడ్డులమీదుగా ప్రకాశం భవనం వరకు చేరుకుంటుందన్నారు. అక్కడ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సమ్మెకు మద్దతుగా గేట్‌మీటింగ్

దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఎపిఎస్ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగే పారిశ్రామిక సమ్మెకు మద్దతుగా గురువారం ఒంగోలు ఆర్టీసి డిపోలో యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు అల్లడి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ శుక్రవారం దేశవ్యాప్తంగా జరుగుతున్న పారిశ్రామిక సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం అయ్యపరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసిలో కొత్త బస్సులు కొనాలని, అద్దెబస్సులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని, ఐఆర్ 30శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ రీజనల్ అధ్యక్షులు బివి.రావు, డికె.రావు, ఎస్‌పి రావు, అద్దంకి రామారావు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పెంచుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను పాటించడం ద్వారా వ్యాపార లావాదేవీలలో నష్టపోకుండా ఉంటారని పలువురు బ్యాంకు మేనేజర్లు అన్నారు. గురువారం పొదిలి పట్టణంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని పొదిలి కెనరా బ్యాంక్ నోడల్ ఆఫీసర్ అరుణ్ మణి కుమార్ ప్రారంభించారు. ఫిబ్రవరి 15వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ వారు డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ నుంచి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా పొదిలి పట్టణంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో పొదిలి, మర్రిపూడి, హనుమంతులపాడు మండలంలోని గ్రామాల సభ్యులు పాల్గొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కెనరా బ్యాంక్ వారి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పొదిలి కెనరా బ్యాంక్ మేనేజర్ అరుణ్ మణి కుమార్ మాట్లాడుతూ బ్యాంకులో ఉన్న అన్ని పథకాలు, బ్యాంక్ అకౌంట్ వలన ఉపయోగాలు, లోన్ రీ పేమెంట్, ఇన్సూరెన్స్ పథకాలు, డిజిటల్ పేమెంట్స్ యొక్క ప్రాముఖ్యతతో పాటు ఐదు సూత్రాలను క్షుణ్ణంగా వివరించారు. ది ప్రకాశం డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ సూర్య నారాయణ, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునీల్ గుప్తా, కెనరా బ్యాంక్ మేనేజర్ అరుణ్ మణికుమార్ మాట్లాడారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునీల్ గుప్తా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ విఎస్ఎన్ సాహు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం పొదిలి కౌన్సిలర్స్ బిజ్జా వెంకటేశ్వర్లు, చిట్టిబోయిన సురేష్, గ్రామపెద్దలు, రిటైర్డ్ టీచర్ ఆశీర్వాదం, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న వివిధ బ్యాంకుల మేనేజర్లు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No: 185/2018

పోకల రాజు ..... వాది

మరియు

తోటపల్లి సుబ్బారావు(డైడ్) మరియు 2 ఇతరులు .....ప్రతివాదులు

To,

2వ ప్రతివాది

తోటపల్లి శింగమ్మ
భర్త (లేటు) తోటపల్లి సుబ్బారావు, హిల్ టవర్స్,
సీతారాంపురం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

3వ ప్రతివాది

తోటపల్లి అరుణ్ కుమార్ ,
తండ్రి (లేటు) తోటపల్లి సుబ్బారావు హిల్ టవర్స్,
సీతారాంపురం ఒంగోలు , ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో రెండు, మూడు, ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం తేది 27-02-2024 కి వాయిదా వేసి, మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచ వలసిందిగా ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది. లేని యడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది : 15-02-2024

ఇట్లు
షేక్ అజీజ్
న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ : 9440187178

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

దేశ వ్యాప్తంగా శుక్రవారం తలపెట్టిన గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులు గుమ్మా బాలనాగయ్య, యేర్వ పాపిరెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన తర్లుపాడులో గ్రామీణ బంద్‌కు సహకరించాలని గురువారం ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని బోడే నాయక్ తండాలో గురువారం వీరాంజనేయ స్వామి నూతన పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. గలిజరుగుళ్ల గ్రామ వాస్తవ్యులు సుబ్రమణ్య శ్రీరామశర్మ నిర్వహించారు. రామనామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు.

సర్టిఫికెట్ పోయినది

ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలంలోని వైచెర్లోపల్లి గ్రామానికి చెందిన పులిగుజ్జు చంద్రశేఖర్ తండ్రి సామేలు అను నేను 2024 ఫిబ్రవరి నెల 13వ తేదిన వైచెర్లోపల్లి నుంచి పెద్దదోర్నాలకు బస్సులో వస్తుండగా బ్యాగ్ జారి క్రింద పడిపోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. అందులో పదో తరగతి ఒరిజినల్ మార్కుల లిస్టు ఉంది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
పులిగుజ్జు చంద్రశేఖర్, తండ్రి సామేలు
వైచెర్లోపల్లి గ్రామం,
పెద్దదోర్నాల మండలం, ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 9542447306

శ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
నోటీసు
అండరు ఆర్డరు 5,రూలు 20 ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్

O.S.No.38/2023

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ వేములపాడు తరపున వారి బ్రాంచ్ మేనేజర్ ....వాది

మరియు

శ్రీ నాలి అంకయ్య ... ప్రతివాది

టు,
శ్రీ నాలి అంకయ్య, తండ్రి నాగయ్య,
ఇంటి నెంబర్ : 1-3, గాయంవారిపల్లి గ్రామం,
హనుమంతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా.
గారికి,

పై నంబరున దావాలో శ్రీ కోర్టువారు మీకు దావా సమన్లు పత్రికా ముఖంగా ఆదేశించి ఉన్నారు. కావున మీరు తే.12-03-2024దిన ఉదయం గం. 10.30కు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 12-03-2024

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

యం.వి.విజయ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9490729398

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.O.P.NO 4/2024

కొంకా స్రవంతి ...పిటిషనరు

V/s

రామిశెట్టి సుబ్బారావు .... రెస్పాండెంట్

పై నెంబర్‌లో కొంకా గీతిక చౌదరి మైనర్ అయినందున పిటిషనరు కొంక స్రవంతి ని గార్డియన్‌గా పర్మిషన్ ఇప్పించుచూ మైనరు గీతిక చౌదరి పేరున గల A షెడ్యూలు దాఖా లా ఆస్తిని రెస్పాండెంట్ అయిన రామిశెట్టి సుబ్బారావు గారికి విక్రయించులాగున, అందుకుగాను B షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనరు అయిన కొంక గీతిక చౌదరి పేరున విక్రయ దస్తావేజు పొందు లాగున పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరుచూ పై కోర్టు నందు పిటిషను దాఖలు చేసి ఉన్నారు ఇందు విషయమై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల తేది 05-03-2024న ఉదయం 10.30 ల కు పై కోర్టు నందు హాజరై తెలియజేయవలసినది

A షెడ్యూల్ ఆస్తి

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మండలం కొప్పోలు గ్రామం సర్వే నెంబరు 599/1, AC ,O-77 సెంట్లు స్థలంలో ప్లాట్ నెంబర్ 10 విస్తీర్ణము 28 గదుల 9 చదరపు అడుగులు లేక 225 చదరపు గజాలు ఖాళీ స్థలమునకు హద్దులు, **తూర్పు** : మా తాలూకు నిల్వ స్థలం, **దక్షిణం** : ప్లాట్ నెంబర్ 11 రూ స్థలం, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెంబర్ 9రు స్థలం.

B షెడ్యూలు ఆస్తి.

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ ఒంగోలు మండలం కొప్పోలుగ్రామము సర్వేనెంబర్ 597/1,AC 1-23 1/2 సెంట్లు స్థలంలో ప్లాట్ నెంబర్ 1 విస్తీర్ణము 40 గదుల ఖాళీ స్థలమునకు హద్దులు, **తూర్పు** : ప్లాట్ నెంబర్ 2, **దక్షిణం** : భవనం వెంకారెడ్డి స్థలం, **పడమర** : A షెడ్యూల్ దాఖలా వెంచర్ లోని ప్లాట్ నెంబర్ 11 మరియు 12,
ఉత్తరం : 30 అడుగుల వెడల్పు రోడ్డు

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేది : 05-03-2024

ఇట్లు
P.S.V సత్యనారాయణరెడ్డి
అంగలకుర్తి కోటేశ్వరరావు
పురిణి శరణ్య
పిటిషనరు తరపు న్యాయవాదులు
గోల్డెన్ టవర్స్, ఒంగోలు
సెల్ : 9390411081

లాటరీ పద్ధతిలో ప్లాట్ల కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

ఆన్‌లైన్‌లో లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించారు. మేయర్ గంగాడ సుజాత చేతులమీదుగా గురువారం కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమి ప్రకారం అగ్రహారం వద్ద 34 బ్లాక్‌లలో 13 వేల మందికి, వెంగముక్కపాలెంలో 21 బ్లాక్‌లలో 11 వేల మందికి పట్టాలు ఇవ్వడానికి అవకాశం ఉంది. మిగిలిన వారికి కూడా పట్టాలు ఇచ్చేందుకు ఇంకా కొంత భూమిని సేకరిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో ప్లాట్ల కేటాయింపు కార్యక్రమం జరిగిపోవడంతో కేటాయించిన ప్లాట్లను బ్లాక్‌ల వారీగా విభజించి, అందులో కేటాయించిన ప్లాట్ నెంబర్, లబ్ధిదారుడిని పేరు ప్రకారం త్వరలో సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తామని మేయర్ గంగాడ సుజాత తెలిపారు. లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో భరోసా పత్రాలు ఇచ్చిన వారికి ఆ స్థానంలో రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలు అందిస్తామని తెలిపారు. ప్లాట్ల కేటాయింపు పారదర్శకంగా ఆన్‌లైన్ విధానంలో కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో ఎలాంటి అవకతకవకతకు ఆస్కారం లేదన్నారు.

ఒక డివిజన్ ప్రజలు ఒకే చోట ఉండేలా వరుస క్రమంలో ప్లాట్ల కేటాయింపు చేశామని తెలిపారు. కొన్ని డివిజన్‌లకు ఎన్ అగ్రహారం వద్ద, కొన్ని డివిజన్‌లకు వెంగముక్కపాలెం వద్ద ప్లాట్ల కేటాయింపు జరిగిందన్నారు. ఇంకా కొంత భూ సేకరణ చేయాల్సి ఉందని, ఆ పని కూడా జరుగుతోందని తెలిపారు. మొత్తం 25 వేల మందికి ఈ నెలలోనూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఎంతో కష్టపడి ఇళ్ల పట్టాలకు నిధులు సాధించి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పనిచేస్తుంటే ఆయన మీద కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దీన్ని తాము ఖండిస్తున్నామని చెప్పారు. ఒంగోలులో ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం ఒక చరిత్ర అని తెలిపారు. ప్రజలు దీన్ని గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఎం జశ్వంతరావు, డిప్యూటి మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు ఈదర వెంకట సురేష్‌బాబు, యనమల నాగరాజు, శాండిల్యా, జడా వెంకటేష్, ఇమ్రాన్‌ఖాన్, గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, తాడి కృష్ణలత, నీలంరాజు సరోజా, గండు ధనలక్ష్మి, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెన్నపూస వెంకటేశ్వరరెడ్డి, కార్పొరేషన్ అసిస్టెంట్ సిటీప్లానర్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE :CITY CIVIL COURTS AT HYDERABAD, TELANGANA
O.S.NO. 1588 OF 2022

BETWEEN:
M/S EUGIA PHARMA SPECIALITIES LTD
... PLAINTIFF

AND

B. LINGAIAH CHOWDARY& OTHERS
... DEFENDANTS

TO
1) B. LINGAIAH CHOWDARY,
S/O. B. SRINIVASA RAO
R/O. H.NO. 12-103, DEVARINTI BAZAR, KARAMCHEDU, PRAKASAM DISTRICT, AP-523168.
DEFENDANT NO.1

Whereas the Plaintiff Company filed the above suit against you for recovery of damages/money. The above suit is posted to 04-03-2024 for your appearance. You are hereby summoned to appear either in preson or through your pleader with your defense if any at 10:30 A.M. on the above said date before the Hon'nble Court, failing which the suit will be heard and determined exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
K. VENUGOPAL REDDY
K. NARASIMHA REDDY
Advocates
#Flat No. B:- 209, B-Block, Gayathri Nagar, Allapur, Hyd - 500114

మహారాజశ్రీ ఫ్యామిలీ కం 8వ ఆదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు

AS No : 55/2023

శీలంశెట్టి దుర్గా చంద్రశేఖర్ .... అప్పిలెంట్

మరియు

శీలంశెట్టి అనురూప ... రెస్పాండెంట్

To

శీలంశెట్టి అనురూప, D/o లేటు సాంబశివరావు,
నివాసం: ఫ్లాట్ నెంబర్ 402,
డోర్ నెంబర్2-1-95, ప్లాట్ నెంబర్ 81,
మరియు 82, భవాని రెసిడెన్సి, రాజీవ్ నగర్,
హైదరాబాద్.
ప్రస్తుత నివాసం : గద్దల గుంటపాలెం,
నెహ్రూబొమ్మ దగ్గర,ఒంగోలు. ప్రకాశం జిల్లా

పై అప్పిలు దావా లో ఎన్ని పర్యాయములు మీ అడ్రస్ కు నోటీసులు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా సమన్లు పంపిననూ అవి జారీ అయి ఉండలేదు కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది:11-03-2024 న ఉదయం 10.30 గంటలకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు ఆక్షేపణలు తెలుపుకొనవలెను అట్లుకానియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలుసుకునేది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మాచిరాజు శ్రీనివాసరావు
అడ్వకేట్, ఒంగోలు

ప్రజాశక్తి

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024

ఎదురెదురుగా ఢీకొన్న బైకులు

- ఓ యువకుడు మృతి
- మరో ఇద్దరికి గాయాలు
- చీమకుర్తి- గంగవరం రహదారిలో ఘటన

ప్రజాశక్తి-చీమకుర్తి

బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలపరిధిలోని చీమకుర్తి-గంగవరం రహదారిలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పాటిమీదపాలెంకు చెందిన దారా అభిషేక్ (18) ,అయినంపూడి ప్రవీణ్ బుధవారం రాత్రి చీమకుర్తి నుంచి పాటిమీదపాలెంకు బైకుపై వెళ్తున్నారు. అదేసమయంలో ఒరిస్సాకు చెందిన కార్మికులు బైకుపై వస్తున్నారు. భీంపల్లివాగు దగ్గరు వచ్చేసరికి రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో అభిషేక్ తలకు బలమైన గాయాలయ్యాయి. క్షగాత్రుడిని 108లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అభిషేక్ మృతిచెందాడు. అయినంపూడి ప్రవీణ్‌కు కాలు విరిగింది. ఒరిస్సా కార్మికుడి తీవ్ర గాయాలయ్యాయి. అభిషేక్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ప్రవీణ్‌ను మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు. పోస్టు మార్టం అనంతరం అభిషేక్ మృతదేహాన్ని పాటిమీదపాలెం తరలించారు. అభిషేక్ మృతదేహాన్ని దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు,ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, ఎంపిటిసి కూడల అంజలి మాలకొండయ్య, సర్పంచి బొంతా కరుణప్రియ సంతోష్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించాడు. మృతుడు అభిషేక్ ఒంగోలులోని ఫేస్ కాలేజీలో డిప్లమా మూడో సంవత్సరం చదువుతున్నాడు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి

విశ్రాంత సివిల్ ఇంజినీర్ వెంకట నరసయ్య మృతి

- నేడు కాకుటూరివారిపాలెంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత సివిల్ ఇంజినీర్ మద్దుల వెంకట నరసయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. నరసయ్య 1939లో కాటూరివారిపాలెంలో జన్మించారు. ఆయన బ్రిటీష్ కాలంలో అప్పటి పార్వతీపురం (ప్రస్తుత కాటూరివారిపాలెం)లో సాంకేతిక (ఇంజినీరింగ్) విద్యనభ్యశించారు. 1959లో పొదిలిలో జెఇగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అనంతరం అసిస్టెంట్ ఇంజినీర్‌గా పదోన్నతి పొంది విశాఖపట్టణం, నెల్లూరులో బాధ్యతలు నిర్వహించారు. జనగామ, కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) కళింగ పట్నం, పార్వతీపురం, లోయర్ పీలర్ ప్రాజెక్టు పాలేరు (ఖమ్మం జిల్లా) రామచంద్రాపురం, (నల్గొండ జిల్లా) కడప, కురిచేడు, దర్శి, గుంటూరు, వెల్లటూరు, వినుకొండ ప్రాంతాలలో పనిచేశారు. 1981 నుంచి1997 వరకూ శ్రీశైలం ప్రాజెక్టు ఇంజినీర్ పనిచేసి ఉద్యోగ విమరణ పొందారు. 1978-1983 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ ఇంజినీర్ల సంఘానికి రాష్ట్ర ప్రసిడెంట్‌గా పనిచేశారు. 1997లో ఉద్యోగ విరమణ చేసిన వెంకట నరసయ్య తమ స్వగ్రామమైన కాటూరివారి పాలెంలో పెద్దలు సంపాధించిన బీడు భూమిని సాగు చేసి హరితవనంగా తీర్చి దిద్దారు. 1994లో పేద మహిళల కోసం, మహిళా సాధికారత కోసం ప్రగతి మహిళా మండలి ఏర్పాటు చేశారు. 2015లో పేద, మధ్య తరగతి ప్రజలు శుభాకార్యాలు నిర్వహించుకొనేందుకు తమ తండ్రి మద్దుల నరసింహం పేరుతో కాకుటూరివారిపాలెంలో మినీ కల్యాణ మండపం, ఫంక్షన్ హాల్ నిర్మించారు. వెంకట నరసయ్యకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. వారు ఉన్నత చదువులు చదివి విదేశాలలో స్థిరపడ్డారు. వెంకట నరసయ్య అంత్యక్రియలు కాటురివారిపాలెంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వెంకట నరసయ్య (ఫైల్)

అనుమతి లేని లేఅవుట్‌లో హెచ్చరిక బోర్డు

శింగరాయకొండ : శింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి వెంబడి సర్వేనెంబర్ 108.109లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లల్లో ఉడా అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు కొనుగోలు చేసి వెంచర్ సిద్ధం చేశారు. అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో ఉడా అధికారులు సుబ్బారెడ్డి, అంకయ్య మూలగుంటపాడు పంచాయతీ కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో ఆ వెంచర్‌ను పరిశీలించారు. వెంచర్‌ను ఊడా అనుమతులు లేనందువలన హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

సమావేశానికి ప్రజాప్రతినిధుల డుమ్మా

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కొండసింగు స్వప్న కుమారి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు. దీంతో అధికారులు ఫోన్ ద్వారా ప్రజాప్రతినిధులను పిలిపించుకొని సంతకాలు చేయించారు. అయిన ప్పటికీ కొందరు ప్రజా ప్రతినిధులు సంతకాలు చేసి సమావేశానికి హాజరు కాకుండా వెళ్లిపోయారు. కేవలం అధికారులతో సమావేశం నిర్వహిం చారు. సమస్యల గురించి ప్రశ్నించే వారే లేక పోవడంతో అధికారులు తూతూ మంత్రంగా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పెదకండ్లగుంట గ్రామ సర్పంచి సత్యనారాయణ మాటా ్లడుతూ రాబోవు వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చినకండ్లగుంట సర్పంచి వన్నూరు మాట్లాడుతూ భూముల రీసర్వేను మండలంలోని రెవెన్యూ అధికారులు నీరు కార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి మారెడ్డి అరుణ వెంకటాద్రిరెడ్డి, ఎంపిడిఓ నాగవేణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధరేశ్వరి మనం-మన ఊరు (మన ఈదుమూడి) సేవాసంస్థ, కోల్డ్ స్టోరేజీల అధినేత కావూరి వాసు నివాసానికి గురువారం విచ్చేశారు.

నెల్లూరు నుంచి వెళుతున్న ఆమె మార్గమధ్యలో కావూరి వాసు ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి.. తేనీరు సేవించారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులతో ముచ్చటించారు.

- ప్రజాశక్తి, ఒంగోలు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కనిగిరి : ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం ఎంపీ యుపి పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకాయిలుఎ వెంటనే చెల్లించాలన్నారు. ఐఆర్, పిర్‌సి కమిటీ నివేదిక ప్రకటిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ సంధాని బాషా,ఉపాధ్యాయులు బత్తుల బుష్యేంద్ర కుమార్, సిద్ధారెడ్డి, ఎస్. రామకష్ణారెడ్డి, అలా శ్రీనివాసులు, సిహెచ్,విజయలక్ష్మి, అనిత పాల్గొన్నారు.

పొగాకు బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

క్యూరింగ్ సమయంలో పొగాకు అల్లిక కర్ర జారి మొద్దు గొట్టంపై పడటంలో మంటలు చెలరేగి పొగాకు బ్యారెన్ దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని కట్టావారిపాలెంలో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు బ్యారన్‌లో పొగాకు క్యూరింగ్ జరుగుతోంది. అయితే పొగాకు అల్లిక కర్ర జారి మొద్దుగొట్టంపై పడడంతో మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే క్యూరింగ్‌లో ఉన్న పొగాకు కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 3.5 లక్షల మేర నష్టం జరిగినట్లు అగ్నిమాపక కేంద్రం సిబ్బందిఅంచనా వేశారు.

18న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి- పామూరు

కనిగిరిలో ఈనెల 18న ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకుడు బొల్లా నరసింహారావు తెలిపారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహారావు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఇర్రి కోటిరెడ్డి, ఎం. రమణయ్య, ఎస్‌కె. రహంతుల్లా, షేక్ మౌలాలి వీరబాబు, తడికమల్ల సుబ్బారావు ,అమీర్ బాబు, హజరత్, మాల్యాద్రి పాల్గొన్నారు.

రాజకీయ నాయకులతో సమావేశం

ప్రజాశక్తి-కొండపి

2024 ఓటరు తుదిజాబితాలో ఓటరు జిగ్‌జాగును సరిచేయాలని రాజకీయ నాయకులు ఇఆర్‌ఒను కోరారు. తహశీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు మాట్లాడుతూ ఒకే డోరు నెంబరులోని ఓట్లు జాబితాలో జిగ్‌జాగుగా ఉన్నాయని తెలిపారు. వాటిని సరిచేయాలని కోరారు. మర్రిపూడి మండలం రామాయపాలెం ఎస్‌సి కాలనీలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇఆర్‌ఒ మాట్లాడుతూ జాబితాను పరిశీలించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

19న 'దద్దాల' పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి -కనిగిరి

వైసిపి కనిగిని ఇన్‌ఛార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం ఈనెల 19న స్థానిక పవిత్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పిడిసిపి బ్యాంకు చైర్మన్ వైఎం. ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని దద్దాల పరిచయ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కనిగిరి, పీసీపల్లి ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యల జఫన్య, కనిగిరి జడ్‌పిటి మడతల కస్తూరి రెడ్డి, నాయకులు తమ్మినేని సుజాతా రెడ్డి, తమ్మినేని సాయిరాం రెడ్డి, ఎస్.మోహన్ రెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, కటికల వెంకటరత్నం, ఓకే రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమాపై కోర్టు స్టే

◆ సినిమా ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు ◆ సినిమా ఆపాలంటూ రెవిన్యూ అధికారుల ఆదేశాలు

ప్రజాశక్తి - చీరాల

రాజధాని భూముల విషయమై రైతుల చేస్తున్న ఆందోళన, ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ గురువారం పట్టణంలోని సురేష్ మహల్ థియేటర్లో విడుదలైన రాజధాని ఫైల్స్ సినిమాను రెవెన్యూ, పోలీసులు అధికారులు అడ్డుకున్నారు. డిప్యూటీ తహశీల్దారు సురేష్, 1వ పట్టణ పోలీసులు థియేటర్ వద్దకు చేరుకుని మధ్యాహ్నం నుండి సినిమా నిలిపివేయాలని థియేటర్ మేనేజర్కు సూచించారు. డిటి సురేష్ మాట్లాడుతూ రాజధాని ఫైల్స్ సినిమాపై కోర్టులో స్టే ఉందని, కావున తక్షణమే సినిమా ప్రదర్శన నిలిపివేయాలని ఆదేశించారు. దీంతో రాజధాని ఫైల్స్ సినిమా గురువారం మధ్యాహ్నం నుండి నిలిపివేశారు. థియేటర్ సిబ్బంది మాట్లాడుతూ రాజధాని ఫైల్స్ సినిమా నిలిపేసి మరో సినిమా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రేక్షకులు గమనించాలని కోరారు. ఇదిలా ఉండగా అమరావతిలో రాజధాని ఏర్పాటు, రైతుల కష్టాలపైన తీసిన సినిమాను అధికార పార్టీ నేతలు ఉద్దేశపూర్వకంగానే కోర్టును ఆశ్రయించి సినిమాను నిలిపేయడం సరైన పద్ధతి కాదని సినిమా ప్రేక్షకులు ఆరోపిస్తున్నారు.

థియేటర్ మేనేజర్తో మాట్లాడుతున్న డిప్యూటీ తాసిల్దార్

మహిళా సాధికారతే లక్ష్యం: మోపిదేవి

చెక్కు అందజేస్తున్న మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు 4వ విడత ఆసరా చెక్కుల పంపిణీలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, వైసిపి ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడారు. తనను ఇన్ఛార్జిగా నియమించిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఎంతో విశిష్టత కలిగినవని అన్నారు. ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యా దీవెన, విద్యా కానుక, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు స్త్రీలు ఆర్థికంగా ఎదగటానికి ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. మోపిదేవి మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు రేషన్, పెన్షన్ రెండే పథకాలను చంద్రబాబు హయాంలో ఉన్నాయని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఇస్తున్న పథకాలన్నీ ఎమ్మెల్యే, ఎంపీ, మండల ప్రెసిడెంట్లు ఎవరి సిఫార్సులతో సంబంధం లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలోకి వచ్చి పడుతున్నాయని అన్నారు. రూ.13.67 కోట్ల విలువైన చెక్కును అందజేసారు. కార్యక్రమానికి ఎంపిపి మోపిదేవి విజయనిర్మల వెంకట హరినాద్ బాబు, వైసిపి నాయకులు ప్రసాదం వాసుదేవ్, ఎంపిటిసి నాజర్ ఖాన్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

నగరం : మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, వైసిపి ఇన్చార్జి ఈవూరు గణేష్ అన్నారు. స్థానిక ఎంపీడీఒ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో మాట్లాడారు. 1044డ్వాక్రా గ్రూపులకు రూ.7.99కోట్ల విలువైన చెక్కు అందజేశారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వెనుకాడ లేదని అన్నారు. నేనున్నానంటూ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారని అన్నారు. పరిపాలన వ్యవస్థను సమూలంగా మార్పు చేసి ఇంటి వద్దకే సేవలను తీసుకువచ్చారని అన్నారు. పథకాలు, అభివృద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో జగనన్నను మళ్ళీ సీఎంగా గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, జెడ్పిటిసి నాగమణి, ఎంపీడీఒ చక్రపాణిప్రసాద్, సర్పంచులు చందోలు దేవదాసు, ఇంకొల్లు రామకృష్ణ, నిజాంపట్నం కోటేశ్వరావు, షేక్ కేరీం పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న మోపిదేవి వెంకటరమణారావు

ఆరోగ్య కేంద్రంలో 'కరణం' ఆకస్మిక తనిఖీ

రోగులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పటల్లో వైద్య సేవలపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేయటం ప్రాధాన్యత సంతరించుకుంది. హాస్పటల్లో పనిచేసే సిబ్బంది పనితీరు, వైద్య సేవలు ఎలా ఉన్నాయని, డాక్టర్ బాగా చూస్తున్నారా లేదా అంటూ రోగులను విచారించారు. డాక్టర్ వైద్య సేవల పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. మందుల నిల్వల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మూమెంట్ రిజిస్టర్ పరిశీలించి ఎంతమంది విధులకు హాజరయ్యారని ప్రశ్నించారు. విధులకు హాజరు కానివారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో సమస్యలు, అవసరమైన పరికరాల వివరాలు తెలుసుకున్నారు. కొన్ని పరికరాలు కావాలని సిబ్బంది చెప్పారు. కావాల్సిన పరికరాల వివరాలను రాతపూర్వకంగా తీసుకున్నారు. ఎమ్మెల్యే హాస్పిటల్ హాస్పటల్ తనిఖీకి విచ్చేసిన సమయంలో సిబ్బంది కేవలం ఐదుగురు మాత్రమే ఉన్నారు. విషయం తెలుసుకున్న ఇతర సిబ్బంది హుటాహుటిన ఒక్కొక్కరుగా హాస్పిటల్కు చేరుకున్నారు. దాదాపు అరగంట పాటు హాస్పటల్ ప్రాంగణంలో ఆయన కలియతిరిగారు. పంచాయతీరాజ్ డిఇ స్వర్ణ శేషయ్య, ఎంపీడీఒ రూతమ్మ, పంచాయతీ సెక్రెటరీ బడుగు రమేష్, బాలిగ సురేంద్ర, ఎంపీడీఒ ఆఫీస్ యూడిసి జయరాజ్ ఎమ్మెల్యేను కలిశారు. ఆ సమయంలో హాస్పిటల్లో ఉండాల్సిన యూడిసి శ్రీనివాస్ లేకపోవడంతో ఏమటని ప్రశ్నించారు. అతను హాస్పిటల్కు వస్తూ ప్రయాణంలో ఉన్నట్లు సిబ్బంది వివరణ ఇచ్చారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ బలరామకృష్ణమూర్తి

బాధితులను పరామర్శిస్తున్న హనిమిరెడ్డి

బాధితులకు హనిమిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామ సమీపంలో పొలం వెళ్లిన వ్యవసాయ కార్మికులు ఆటోలో వచ్చే క్రమంలో ఆటోని కారు ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతి చెందగా ఐదుగురు గాయపడ్డారు. గురువారం ఉదయం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైసీపీ ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి క్షతగాత్రులను పరామర్శించారు. మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. అనంతరం వారికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట సంతమాగులూరు ఎఎంసి వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సదస్సులో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సునీల్‌కుమార్

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే ఒక ఆయుధమని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సునీల్ కుమార్ అన్నారు. ఓటు విలువపై స్థానిక సింగరకొండ రోడ్డులోని కెఆర్‌కె డిగ్రీ కళాశాల్లో డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ, ప్రాధాన్యత తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహన్‌రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధం గొప్ప హక్కు అని, ఆ ఓటుకున్న విలువను తెలుసుకొని ఓటును వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి గంగయ్య, జి శివకోటి, కె వేణుబాబు పాల్గొన్నారు.

మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి

మండల సమావేశం

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఒ వివిధ శాఖల అధికారులతో చర్చించారు. విద్యాశాఖపై ఎంఈఓ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి నాడు నేడు ద్వారా స్కూల్ల రూపురేఖలు మార్చారని అన్నారు. స్కూల్లో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. నాడు నేడు కింద ఆగిపోయిన పనులను నిధులు రాంగానే మొదలుపెట్టడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ ఏఈ మాట్లాడుతూ కొత్త లైన్లు వేసిన తర్వాత గృహాలకి సప్లైటుగా, వ్యవసాయ మోటార్లకి సప్లైగా విద్యుత్ ఇస్తామని అన్నారు. కొత్తలైన్ వల్ల విద్యుత్తు ఇవ్వడంలో కొంత అలసత్వం జరుగుతుందని, అందుకు సహకరించాలని కోరారు. ఈఓపిఆర్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పన్నుల విషయంలో ప్రెసిడెంట్, సెక్రటరీ మాట్లాడుకుని నూరుశాతం వసూలు చేసే విధంగ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు కొన్ని పంచాయితీల్లో 30శాతం కూడా పన్ను వసూలు కాలేదని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, జెడ్పిటిసి చొప్పర సుబ్బారావు, డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామ సమీపంలో పొలం వెళ్లిన వ్యవసాయ కార్మికులు పనులు ముగించుకుని తిరిగి ఆటోలో ఇంటికి వస్తున్న క్రమంలో ఆటోని వెనుక నుండి కారు ఢీకొన్న ఘటనలో నలుగురు మృతి చెందారు. మృతులు షేక్ అబ్దుల్, షేక్ మౌలాబి, గుండుమల్లి వెంకాయమ్మ నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గురువారం ఉదయం చికిత్స పొందుతూ టి సొంబులు (54) మృతి చెందారు. గురువారం ఉదయం మృతదేహాలకు ఆసుపత్రి శవ పరీక్ష కేంద్రం వద్ద ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. మృతులకు నివాళి అర్పించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట టిడిపి నాయకులు డి గాలెయ్య, అట్లా చిన్న వెంకటరెడ్డి, గొట్టిపాటి చౌదరి బాబు, వాసురెడ్డి, తేల్లప్రోలు రమేష్, టి దేసింగరాజు ఉన్నారు.

ధృవీకరణ పత్రాలు అందిస్తున్న గిడ్డంగుల నిర్వాహకులు

గిడ్డంగులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే విధానంపై వ్యవసాయ విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజరు ఎ విశ్వేశ్వరరావు వ్యవసాయ విద్యార్థులకు సూచించారు. వ్యవసాయ విద్యార్థులకు గిడ్డంగుల నిర్వహణపై 14 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎం శ్రీనివాసరావు, బాపట్ల వేర్ హౌస్ ఇంచార్జ్ ఎలిస్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభిస్తున్న కోన రఘుపతి

పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

పర్యాటక కేంద్రంగా సూర్యలంక అభివృద్ధి చెందుతున్న తరుణంలో బాపట్ల, సూర్యలంక మార్గంలో శ్రీ మిత్ర ఫ్యూయల్ స్టేషన్ (పెట్రోల్ బంకు) పర్యాటకులకు, పట్టణ ప్రజలకు పెట్రోల్ అవసరాలు తీరుస్తుందని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. నూతన పెట్రోల్ బంకును ఆయన గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

నేడు కాపుల సమావేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో కాపు సమావేశం నేడు జరుగుతుందని అఖిలభారత కాపు జాగృతి అధ్యక్షురాలు కమ్మెల రజని తెలిపారు. సమావేశానికి కాపు, మున్నూరు, బలిజ, తెలగ, తూర్పు తెల్లగ, ఒంటరి తదితర కులాలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కాపులకు జరుగుతున్న అన్యాయం, రాజకీయ, సామాజిక అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు.

టిడిపి ఎంపీ అభ్యర్థిగా 'దగ్గుమళ్ల'.?

- 'రా కదలిరా..' సభలో బాపట్ల ఎంపీ అభ్యర్థిగా ప్రసాదరావు పేరును ప్రకటించే అవకాశం!

దగ్గుమళ్ల ప్రసాదరావు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్చూరు నియోజకవర్గం, ఇంకొల్లులో జరిగే 'రా కదలిరా' బహిరంగ సభకు టిడిపి శ్రేణులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చాయి. ఈ నెల 17న జరిగే బహిరంగ సభా వేదికపై బాపట్ల అసెంబ్లీ, పార్లమెంటు టీడీపీ అభ్యర్థుల ప్రకటనపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బాపట్ల పార్లమెంటు పరిధిలో బాపట్ల, వేమూరు, రేపల్లె, చీరాల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఈ సారి బాపట్ల పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి చూపించగా.. ఐఆర్ఎస్ విశ్రాంత ఉద్యోగి, ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లాకు చెందిన దగ్గుమళ్ళ ప్రసాదరావుకు టిక్కెట్ వచ్చే అవకాశం ఉందని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. బాపట్ల పార్లమెంటు స్థానాన్ని మాదిగలిగే కేటాయించాలని టిడిపి అధిష్టానం గతంలో కొంత ఆలోచన చేసింది. ఆ సామాజికవర్గంలో టిక్కెట్ ఆశించే వారిలో ఆర్థికంగా బలంగా ఉండే నేతలు లేకపోవడంతో మాల సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లను ఎంపీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్ స్థానం నుండి ఎంపీ అభ్యర్థిగా దగ్గుమళ్ల ప్రసాదరావు పోటీ చేసే అవకాశమున్నట్లు టిడిపి నాయకులు చెబుతున్నారు. బాపట్ల పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలు తనకు తెలుసని, ప్రజలు ఆదరిస్తే టిడిపి టిక్కెట్‌తో గెలిచి.. ప్రజాసేవ చేసుకుంటానని దగ్గుమళ్ళ ప్రసాదరావు పదేపదే బాపట్లలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ప్రకటించారు. ఇంకొల్లులో జరిగే 'రా.. కదలిరా..' సభలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బాపట్ల ఎంపీ అభ్యర్థిగా దగ్గుమళ్ల ప్రసాదరావు పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అయితే దగ్గుమళ్ల ప్రసాదరావుతో పాటు మాజీ ఎంపీ సలగల బెంజిమెన్ కుమారుడు సలగల రాజశేఖర్‌బాబు, తాడికొండ శాసనసభ్యులు ఉండవల్లి శ్రీదేవి, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి టిడిపి బాపట్ల ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా జడ్జి ఎ.భారతిని ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా జడ్జి భారతిని కలిసిన ఎస్‌పి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా న్యాయశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కషి చేయడంపై ఇరువురూ చర్చించారు. న్యాయ, పోలీసు శాఖల సంబంధ బాంధవ్యాలు మరింత మెరుగుపడేలా చేస్తూ, నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్‌పి తెలియజేశారు.

జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌పి

ఐఆర్ఎస్ అధికారి సిల్వన్‌రాజ్‌కు మాతృవియోగం

వరమ్మకు నివాళులర్పించిన మంత్రి సురేష్

ప్రజాశక్తి-టంగుటూరు

ఆదాయపన్ను శాఖ సహాయ కమిషనర్ (ఐ.ఆర్.ఎస్) కురు గుంట్ల సిల్వన్‌రాజ్ మాతృమూర్తి కురుగుంట్ల వరమ్మ(77) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం టంగుటూరు అరుంధతినగర్ లోని సిల్వన్‌రాజ్ నివాసానికి పలువురు ప్రముఖులు చేరుకొని నివాళులర్పించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వరమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు సిల్వన్ రాజ్ - స్నేహలత, సిల్వన్‌రాజ్ కుమారుడు డాక్టర్ సువర్ణరాజు, కుమార్తె డాక్టర్ మౌనిక, తదితరులను మంత్రి సురేష్ పరామర్శించారు. పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, ఆదాయ పన్ను శాఖ అధికారి బొడ్డు వెంకటేశ్వరరావు, టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు తదితరులు వరమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. వరమ్మ అంత్యక్రియలు గురువారం టంగుటూరు అరుంధతి నగర్‌లోని స్మశాన వాటికలో నిర్వహించారు. వరమ్మకు నివాళులర్పించిన వారిలో ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతిచౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్‌కుమార్, వైసీపీ నాయకులు బీనీడి ఉదయ్‌కుమార్, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, నాయకులు బొట్ల రామారావు, అరుణ సూదనగుంట వెంకటస్వామి, తుల్లిబిల్లి అశోక్ బాబు, పేరూరి కమలాకర్, చక్కా రాజేశ్వర రావు, బొడ్డు శ్రీనివాసరావు, తేళ్ల డేవిడ్, బొడ్డు వేణు, తదితరులు ఉన్నారు.

వరమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి.. నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

వరమ్మ (ఫైల్)

ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతాం..

- 'రా.. కదలిరా..'సభను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు..
- ఎన్ని ఆటంకాలు సృష్టించినా చంద్రబాబు సభను విజయవంతం చేస్తాం..
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-ఇంకొల్లు, ఇంకొల్లు రూరల్

ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రా..కదలిరా..సభను జయప్రదం చేసేందుకు అందరూ సైనికుల్లా పనిచేస్తున్నారని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కొనియాడారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. ఇంకొల్లులో ఈ నెల 17న చంద్రబాబునాయుడు సభను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారన్న కారణంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి పనులు చకాచకా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ సభకు తప్పకుండా లక్షా అరవై వేల మందికి పైగా ప్రజలు వచ్చే అవకాశం ఉందన్నారు. లా అండ్ ఆర్డర్‌ను కాపాడేందుకు పోలీసులు కషి చేయాలి గానీ, అధికారపార్టీ నాయకుల మాటలు విని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. రైతు అనుమతితో సభకు ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ పలు రకాల ఆటంకాలు సష్టించే ప్రయత్నం వైసీపీ వారు చేస్తున్నారని, ఏదిఏమైనా సభ నిర్వహించి తీరుతామని, తగ్గే ప్రసక్తే లేదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా సభ జరగటం ఖాయమన్నారు. పనులు జరిగే తీరును అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తోందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలల్లో ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సష్టించిందని తెలిపారు. ప్రభుత్వ పనితీరుని ఎండగట్టేందుకు వస్తున్న చంద్రబాబు సభను ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో సభను విజయవంతం చేస్తామన్నారు.

హెలీప్యాడ్ నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

రైతు చేలో హెలీప్యాడ్ నిర్మాణం

సభ నిర్వహణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్లో వస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణానికి ఆ ప్రాంతంలో ఉన్న రైతు బోడోవల సుబ్బయ్య స్థలం ఇవ్వడానికి ముందుకొచ్చారు.

భారీ ఏర్పాట్లు

ఇంకొల్లులో ఈనెల 17న నిర్వహించనున్న రా.. కదలిరా' సభకు టిడిపి నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముమ్మర ఏర్పాట్లు సాగుతున్నాయి. వైసిపి సర్కార్ అవినీతి, దౌర్జన్యాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంకొల్లులోని తారకరామా విజయభేరి ప్రాంగణం వేదికగా సభ జరగనుంది. దాదాపు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని నాయకులు భావిస్తున్నారు. సభను విజయవంతం చేసేందుకు నియో జకవర్గంలోని ఆరు మండలాలకు ఆరుగురు ఇన్చార్జులను నియమించారు. బాపట్ల పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు చేపట్టారు.

ముదురుతున్న ఎంపిపి పీఠం వివాదం!

- వైసిపిలో 'హీట్' పెంచుతున్న వ్యవహారం
- ఒప్పందం ప్రకారం పదవి ఇవ్వాలంటూ ఒత్తిడి



ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికల వేళ మార్కాపురం ఎంపిపి పీఠం వైసిపిలో హీట్ పెంచుతోంది. గతంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తమకు అవకాశం ఇవ్వాలని వైసిపిలోని మరో గ్రూపు ఒత్తిడి పెంచింది. వచ్చే ఆదివారంలోగా ఎంపిపి పీఠంపై తమకు అవకాశం ఇస్తారో, లేదో తేల్చాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం.

మార్కాపురం మండలంలో 15 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. అన్ని స్థానాల్లో వైసిపికి చెందిన వారే ఉన్నారు. గోగులదిన్నె ఎంపిటిసి మాత్రం ఇటీవల కాలంలో రాజీనామా చేశారు. ఎంపిపిగా ఓసి(జనరల్) మహిళకు కేటాయించారు. ఎంపిపి పదవి కోసం పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, బండి లక్ష్మీదేవి పోటీ పడ్డారు. ఇద్దరూ తమకంటే తమకు ఎంపిపిగా అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పోటీలో ఉన్న వారితో సమాలోచనలు చేశారు. తొలుతగా బాధ్యతలు చేపట్టే వారికి మొదటి ఏడాదిన్నర, మలి విడతగా ఎంపిపిగా కొనసాగాలనుకున్న వారికి రెండున్నర సంవత్సరాల కాలం.. చివరలో మిగిలిన ఏడాదిలో తొలుతగా బాధ్యతలు చేపట్టిన వారికి అవకాశం కల్పించేలా అప్పట్లో ఒప్పందం కుదిరింది. ఇందులో తొలి దశలో పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి ఎంపిపిగా అవకాశాన్ని దక్కించుకున్నారు. ముందుగా అనుకున్న ఏడాదిని ఒప్పందం దాటి మరో ఏడాది కావస్తోంది. తమకు ఇచ్చిన సమయం కూడా దాటిపోతోందని ఎంపిపిగా రెండో విడతలో కొనసాగాలనుకున్న బండి లక్ష్మీదేవి గ్రూపు ఆవేదన వ్యక్తం చేసింది. తమకు అవకాశం ఇస్తారా.? లేదా.? అంటూ అల్టిమేటం జారీ చేశారు. ఈ ఒప్పందాలన్నీ సిట్టింగ్ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి కాలంలో జరిగినవే. కానీ ఆయన ప్రస్తుతం గిద్దలూరు వైసిపి సమన్వయకర్తగా ఉన్నారు. మార్కాపురంలో సమన్వయకర్తగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబును నియమించారు. ఎన్నికల వేళ వైసిపిలో జరిగిన మార్పులతో ఎంపిపి పీఠాన్ని ఆశిస్తున్న గ్రూపులో అలజడి రేగింది. ఎంపిపిగా కొనసాగుతున్న పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి కూడా ఒప్పందానికి అంగీకరించినట్లు కనిపించడం లేదని తెలిసింది. ఐదేళ్లు ఎంపిపిగా కొనసాగుతామని పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి సన్నిహితులతో చెప్పినట్లు సమాచారం.

ఎన్నికల వేళ తమకు అవసరం లేదా.. ఒప్పందం ప్రకారం తమ గ్రూపునకు అవకాశం ఇవ్వకుంటే తాము ఎదిరించేందుకూ వెనుకాడబోమని బండి లక్ష్మీదేవి గ్రూపు చెబుతోంది. ప్రస్తుత మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబును బండి లక్ష్మీదేవి గ్రూపు ఈ పాటికే కలిసినట్లు సమాచారం. వీలైనంత త్వరగా తేల్చాలని ఒత్తిడి చేసినట్లు తెలిసింది. వచ్చే ఆదివారం లోగా తమకు న్యాయం జరగని పక్షంలో తమ దారి తాము చూసుకుంటామని చెప్పినట్లు సమాచారం. జడ్‌పిటిసి బాపనరెడ్డి, వైసిపి నాయకులు బండి కృష్ణారెడ్డి తదితరులు ఈ పాటికే ఎంపిటిసిలు, సర్పంచులతో తమకు జరిగిన అన్యాయంపై చర్చ పెట్టినట్లు తెలిసింది. తమకు న్యాయం జరగని పక్షంలో తమ వైపు రావాలని కోరుతున్నట్లు తెలిసింది. అన్నా వెంకట రాంబాబుకు మాత్రం ఎన్నికల వేళ ఇదో పెద్ద తలనొప్పిగా మారనుందనే విషయంపై మార్కాపురం మండలంలో చర్చ జరుగుతోంది.

సచివాలయ ప్రారంభోత్సవంలో కుల వివక్ష

- శిలాఫలకంలో బిసి సర్పంచ్ పేరు గల్లంతు
- కావాలనే చేశారంటున్న తాటివారిపాలెం సర్పంచ్
- పార్టీ ఇన్‌ఛార్జి ఆమంచి ప్రారంభించడంపై విమర్శలు
- ఎంపిడిఓకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ సుబ్బారావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని బొల్లాపల్లి, తాటివారిపాలెం పంచాయతీలకు బొల్లాపల్లిలో ప్రభుత్వం రూ.43.60లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఈ నెల 14న వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణ మోహన్‌తో వైసిపి నాయకులు అట్టహాసంగా ప్రారంభించారు. బొల్లాపల్లి, తాటివారిపాలెం పంచాయతీ కార్యదర్శి నర్రా హరిబాబు ప్రారంభోత్సవానికి రావాలని తాటివారిపాలెం సర్పంచ్ చిలివేరి సుబ్బారావును ముందు రోజు ఆహ్వానించారు. అక్కడికి వెళ్ళాక శిలాఫలకంలో తన పేరు లేకపోవడంతో సర్పంచ్ సుబ్బారావు అవాక్కయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం రెండు గ్రామాల సర్పంచుల పేర్లు ఉండాల్సి ఉండగా బొల్లాపల్లి సర్పంచ్ నార్నె సింగారావు ఒక్కని పేరుతే ఉంచడంపై పంచాయతీ కార్యదర్శిని తాటివారిపాలెం సర్పంచ్ సుబ్బారావు ప్రశ్నించారు. అది తమకు సంబంధం లేని విషయమని, పంచాయతి రాజ్ ఏఈని అడగండని కార్యదర్శి చెప్పడంతో సర్పంచ్ ప్రారంభోత్సవంలో పాల్గొన కుండ వెళ్లిపోయారు. సచివాలయంతో పాటు రూ.23.94లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, రూ.19.00లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లను ప్రారంభించిన వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ రెండో గ్రామ సర్పంచ్ ఎక్కడని అడగకుండానే ప్రారంభించారు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన తాటివారిపాలెం సర్పంచ్ సుబ్బారావు ఎంపిడిఓ గోరికపూడి నితిన్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. బిసి సర్పంచ్ కావడం వల్లనే తన పేరు శిలాఫలకంలో లేకుండా చేశారని పేర్కొన్నారు. ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రజాశక్తికి తెలిపారు. స్థానిక అధికారులు మీడియాకు ఇచ్చిన సమాచారంలో కూడా ప్రోటోకాల్ ప్రకారం తాటివారిపాలెం సర్పంచ్ సుబ్బారావు పేరు పలకరించక పోవడం గమనార్హం. ఎన్నికైన ఎంఎల్ఏ ఉండగా పార్టీ ఇన్‌ఛార్జి ఏవిధంగా ప్రారంభిస్తారని ప్రశ్నించారు.

తాటివారిపాలెం సర్పంచ్

సిబ్బంది పొరపాటే : జె నితిన్ ఎంపిడిఓ

బొల్లాపల్లిలో ఏర్పాటు చేసిన సచివాలయ భవన ప్రారంభోత్సవ శిలాఫలకంలో తాటివారిపాలెం సర్పంచ్ చిలివేరి సుబ్బారావు పేరు లేకపోవడం స్థానిక సిబ్బంది అవగాహన లోపంతో జరిగిన పొరపాటని తెలిపారు. శిలాఫలకంలో సర్పంచ్ పేరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి వివక్షకు తావులేదని, బాధ్యతారాహిత్యమైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సమావేశంలో జెడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు భరోసా

ప్రజాశక్తి - నిజాంపట్నం

చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు పంతాని మురళీధరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఓ వెంకట్ యాదవ్, టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు. మండలంలోని నిజాంపట్నం పంచాయతీ కోసూరువారిపాలెం, మరకవారిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షురిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తుకు టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కూచిపూడి మోహనరావు, మరక ముసలయ్య, కొండెపు శ్రీను పాల్గొన్నారు.

సీసీ రోడ్లు శంకుస్థాపన చేస్తున్న వైసీపీ నాయకులు

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని పల్లపట్ల పంచాయతీలో రూ.25లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు సోదరులు మోపిదేవి వెంకట హరినాథ్ బాబు బుధవారం భూమి పూజ చేశారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కృషి వల్ల నియోజకవర్గంలో రూ.వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిని మరోసారి సిఎంగా ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి గంగుల వెంకట రత్నం ప్రసాదు, ఎఎంసి చైర్మన్ బందరుబోయిన బసవ పున్నారావు పాల్గొన్నారు.

శంకరరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

శంకర్రావు చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం వలివేరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కాకాని శంకర్రావు సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. సభలో మాజీ మంత్రి నక్క ఆనందబాబు మాట్లాడారు. శంకరరావు చిత్రపటానికి పూలమాల వేసిన నివాళి అర్పించారు. శంకర్రావు టిడిపి క్రియాశీల కార్యకర్తగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారని అన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి కార్యకర్త టిడిపి బలోపేతానికే కృషి చేయాలని కోరారు.

పేకాట శిబిరంపై పోలీసు దాడి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని బూదవాడలో అందిన సమాచారం మేరకు ఎస్ఐ ఎస్ రమేష్ తన సిబ్బంది సహాయంతో పొలాల్లో పేకాట శిభిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.10,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సైకోను సాగనంపుదాం

సమావేశంలో మాజీమంత్రి నక్క ఆనందబాబు

ప్రజాశక్తి - వేమూరు

బాపట్ల పార్లమెంటు పరిధిలో కదిలిరా బహిరంగ సభ ఈనెల 17న ఇంకొల్లులో జరుగుతుందని, వేమూరు అమర్తలూరు మండలాల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని మాజీమంత్రి నక్కా ఆనందబాబు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 2మండలాల విస్తృత సమావేశం గురువారం నిర్వహించారు. వైసిపి అరాచక పాలనపై చంద్రబాబు చేపట్టిన కదలిరా సభ ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన సమన్వయంతో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. వేమూరులో రానున్న ఎన్నికల్లో టిడిపి జెండా ఎగుర వేయాలని అన్నారు.

రేపల్లె : సైకో పాలన సాగనంపేందుకు టిడిపి అధినేత చంద్రబాబు కదలి రా అంటూ పిలుపు నిచ్చారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధి బహిరంగ సభను ఇంకొల్లులో నిర్వహించనున్నట్లు తెలిపారు. వైసీపీ దౌర్జన్యాలు, అరాచకాలను ప్రజలకు తెలియజేసి, సైకో సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న దౌర్జన్యకాండను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసేందుకు పోరాడుతున్నారని చెప్పారు. వైసిపి దౌర్జన్యాలు ఎదుర్కొంటూ టిడిపి మహాశక్తిగా ఆవిర్భవించిందని అన్నారు. ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. తారకరామా విజయభేరి ప్రాంగణంలో సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జివి రామారావు, నాయకులు జివి నాగేశ్వరరావు, వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బాపట్ల : ఇంకొల్లులో ఈనెల 17న జరగనున్న కదలిరా సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గం నుండి 25వేల మందితో సభకు తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు తానికొండ దయాబాబు, తాత జయప్రకాశ్ నారాయణ, నామన శివన్నారాయణ, తోట నారాయణ, పిల్లి మాణిక్యరావు, వడ్లాణం హరి బాబు, శ్రీనివాసరావు, బాలాజీ, మురళి, భూపతిరావు, గొలపల శ్రీనివాసరావు, ముక్కామూల శివ, ఆఫ్జల్ పాల్గొన్నారు.

రేపల్లె మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి ప్రసాద్

మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

టిడిపిలో చేరిన వైసిపి నేతలు

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు గ్రామానికి చెందిన చిలుకూరి వీరరాఘవయ్య గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముప్పవరంలో జరిగిన టిడిపి మండల సమావేశంలో ఆయన టిడిపిలో చేరారు. ఆయనతోపాటు గ్రామానికి చెందిన మూలవీసాల ఉమామహేశ్వరరావు (ఉమ్మయ్య) కూడా టిడిపిలో చేరారు. వీరికి టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, సీనియర్ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చిలుకూరు వీరరాఘవయ్య గతంలో టిడిపి మండల అధ్యక్షుడిగా పని చేశారు.

టిడిపిలో చేరిన చిలుకూరి వీరరాఘవయ్య

సంతమాగులూరు : మండలానికి చెందిన పలువురు వైసిపి నేతలు ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో ఉండవల్లిలోని టిడిపి అధినేత చంద్రబాబు నివాసం వద్దకు చేరుకుని టిడిపిలో చేరారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి అట్ల చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ వై యలమంద, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఎస్ గురుయాదవ్, 10 మంది ఎంపీటీసీలు, 11మంది మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వివిధ హోదాల్లోని 45మంది టిడిపిలో చేరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరించి చెప్పాలని అన్నారు.

వైసిపిలోకి ఆహ్వానిస్తున్న ఇంచార్జ్ హనిమిరెడ్డి

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని వెంపరాల గ్రామానికి చెందిన 50కుటుంబాలు టీడీపీని వీడి వైసిపి నాయకుడు యడ్లపల్లి ఆరోను ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వీరికి వైసిపి ఇంచార్జి పానెం చిన్న హనిమిరెడ్డి వైసిపి కండువాలు మెడలో వేసి ఆహ్వానించారు.

పోస్టర్ ప్రదర్శిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పర్చూరు

ఉద్యోగుల సిఆర్‌సి, డిఎ, వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో రోజు గురువారం నిరసన వ్యక్తం చేశారు. తహశీల్దారు కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు ఎం సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు మార్క్, యు సుబ్బారావు, ప్రకాష్, చంద్రిక పాల్గొన్నారు.

సచివాలయ లైన్‌మెన్ మృతి

ప్రజాశక్తి - అద్దంకి

వీరాంజనేయులు

మండలంలోని పోలవరం సచివాలయంలో ట్రాన్స్ కో ఎనర్జీ అసిస్టెంట్ కొండ్రు వీరంజనేయులు (30) మృతి చెందారు. స్వగ్రామమైన ముండ్లమూరులోని తమ ఇంటిలో భోజనం చేసిన తర్వాత తలనొప్పిగా ఉంది అనటంతో ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తీసుకు వెళ్లారు. అక్కడ నుండి గుంటూరు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య విజయలక్ష్మి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల మృతుడి తండ్రి చిన్న తిరుపాల్‌కి రెండు కాళ్ళు తొలగించారు. ప్రస్తుతం ఆయన మంచంలోనే ఉన్నారు. అంది వచ్చిన కొడుకు మృతి చెందటంతో తమకు దిక్కు ఎవరని ఏడుస్తుడటం పలువురిని కంట తడ పెట్టించింది. మృత దేహాన్ని దర్శి ఎడీఈ పిచ్చయ్య, విద్యుత్ శాఖ ఉద్యోగులు సందర్శించి నివాళి అర్పించారు. సానుభూతిని తెలిపారు.

తమ్ముడు, చెల్లెళ్లకు అన్నీ తానై...

◆ చావు బతుకుల్లో తల్లి ◆ తల్లికి తోడుగా తండ్రీ ఆసుపత్రిలోనే ◆ అక్కే ఆ చిన్నారులకు అన్నీ.. ◆ హృదయాలను ద్రవింపజేస్తున్న చిన్నారి లక్ష్మి సేవలు

ప్రజాశక్తి - పంగులూరు

తల్లికి రెండు రోజుల క్రితం పురిటినొప్పులు వచ్చాయి. ఆమెను ప్రభుత్వ వైద్యశాల్లో తండ్రి చేర్చాడు. కాన్పు అయినప్పటికీ పుట్టిన బిడ్డ చనిపోయింది. తల్లి కోమాలోకి వెళ్లింది. తల్లికి వైద్యసేవలు చేస్తూ తండ్రీ హాస్పిటల్‌లోనే ఉన్నారు. ఆ దంపతులకు ఇతకు ముందు ఐదుగురు బిడ్డలు ఉన్నారు. పెద్దకూతురు లక్ష్మికి పదేల్లు. మిగిలిన నలుగురు అతకన్నా చిన్నవాళ్లు. తల్లి, తండ్రీ ఇద్దరూ ఇంటి వద్ద లేకపోవడంతో ఆ నలుగురికీ పదేళ్ల లక్ష్మి అన్నీ సేవలు చేస్తు.. ఆలన, పాలన చూస్తుంది. ఆ చిన్నారి చేస్తున్న సేవలను, కష్టాలను చూసిన గ్రామస్థులు చలించి పోయారు.

చిన్నారి తమ్ముళ్లను చెల్లెళ్ళను ఆడిస్తున్న అక్క లక్ష్మి

ఒకవైపు కట్టెల పొయ్యి పొగలు కక్కుతుంది. తను కట్టుకున్న బట్టలతోనే కళ్ళు తుడుచుకుంటూ... ముక్కులు తుడుచుకుంటూ.... కళ్ళు మూసుకుంటూ కట్టెల పొయ్యిలో తలపెట్టి ఊదుతుంది. మరోవైపు గుక్కపెట్టి ఏడ్చే తమ్ముడు దగ్గరికి వెళ్లి, వాడి ఏడుపు మాన్పించేందుకు ఏవేవో చిన్నచిన్న మాటలు నాలుగు చెపుతుంది. ఈలోపు చెల్లెలు ఆకలిగా ఉందని ఏడుస్తుంటే... అమ్మ... కొద్దిసేపు ఆగు అన్నం తిందువుగాని. పొయ్యి మీద ఉడుకుతుంది. అని సర్ది చెప్పే మాటలు చెబుతుంది. ఇంకోవైపు మరో తమ్ముడు అమ్మ కావాలి. అమ్మ కావాలి అంటూ ఏడుస్తుంటే.. అమ్మ రెండు రోజుల్లో వచ్చిద్ది. రెండు రోజుల్లో నాన్న అమ్మని తీసుకొని, కాయలు తీసుకొని ఇంటికి వస్తారని చెబుతుంది. ఈ మాటలు చెబుతుంది ఎవరో పెద్ద వయసు మహిళ కాదు. పిల్లల తల్లి అంతకన్నా కాదు. పదేళ్లు కూడా నిండని చిన్నారి లక్ష్మి. చక్కగా పాఠశాలకెళుతూ చదువుకుంటూ, అమ్మానాన్నలతో హాయిగా గడపాల్సిన ఆ చిన్నారి చిన్నవయసులోనే కుటుంబ భారం అంతా నెత్తిన వేసుకొని, ఇద్దరు చెల్లెళ్ళు, ఇద్దరు తమ్ముళ్లకు ఆలనా పాలన చూస్తూ అహర్నిశలు శ్రమిస్తుంది. కనీసం ఒక గంట నిద్రపోదాం అన్నా కూడా పిల్లల ఏడుపులు, గోల మధ్య ఆ చిన్నారి జీవితం పొగ చూరిపోతుంది. ఉదయాన్నే పొలాల వైపు వెళ్లి పుల్లలు ఏరుకొని వచ్చి చెల్లెళ్లకు, తమ్ముళ్లకు అన్నం వండి పెట్టటం. వాళ్ళని సముదాయించడంతోనే ఆ చిన్నారి జీవితం సరిపోతుంది. హృదయాలను ద్రవింపజేసే ఈ సన్నివేశం మండలంలోని రామకూరు గ్రామానికి దూరంగా ఉన్న కొండ దగ్గర క్రషర్ సమీపంలో ఉన్న ఓ చిన్న కుటీరం దగ్గర జరుగుతుంది. వివరాల్లోకెళ్తే మధ్యప్రదేశ్‌కు చెందిన దేవా, దేవి అనే దంపతులు 15ఏళ్ల క్రితం రామకూరు దగ్గర ఉన్న క్రషర్‌లో పనిచేయటానికి వచ్చారు. అక్కడ తమిళనాడుకు చెందిన ఒక మేస్త్రీ దగ్గర పని కుదిరి అక్కడే నమ్మకంగా పని చేసుకుంటూ ఉన్నారు. వారికి ఇప్పటికీ ఆరుగురు పిల్లలు పుట్టారు. వారిలో ముగ్గురు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు. అయితే ఏడాదిన్న క్రితం నుండి దేవికి మానసికంగా దెబ్బతినింది. మతి స్థిమితం కోల్పోయి గ్రామంలో తిరుగుతూ చిత్తుకాగితాలు, పాతబట్టలు ఏరుకుంటూ ఉంటుంది. ఆమెను భర్త దేవా ఎప్పుడో 15రోజులకు 20రోజులకు తీసుకెళ్లి స్నానం చేయించి పంపిస్తాడు. అయితే ఈలోపు దేవి మళ్లీ గర్భిణీ అయింది. కాన్పు అయ్యే సమయంలో ఆమె పరిస్థితి చూసిన గ్రామస్తులు ఆమెను గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో చేర్చారు. ఆసుపత్రిలో దేవి కాన్పు అయిన తర్వాత పుట్టిన బిడ్డ చనిపోయింది. దేవి ఆరోగ్య పరిస్థితి శృతిమించి కోమాలోకి వెళ్ళిపోయింది. ప్రస్తుతం ఆమె చావు బ్రతుకుల మధ్య ఉంది. ఆమె భర్త దేవా 12ఏళ్ల వయసు గల పెద్ద కుమారుడు గుంటూరు జనరల్ హాస్పిటల్లోనే దేవి దగ్గర ఉన్నారు. వారు అక్కడ ఉంటే ఇంటిదగ్గర ఉన్న ఐదుగురు పిల్లలకు పదేళ్ల వయసున్న లక్ష్మి దిక్కయింది. వీరందరికీ కడుపునిండా తిండి వండి పెట్టడం, వారిని ఏడవకుండా ఉజ్జగించటం, వారి బరువు బాధ్యతలన్నీ చూస్తుంది. చిన్న వయసులోనే కుటుంబ బరువు బాధ్యతలు మోస్తున్న లక్ష్మిని చూసి ప్రతి ఒక్కరూ ఆవేదన చెందుతున్నారు. పదేళ్లు నిండనీ వయసులోనే ఇంత బాధ్యతలు మోయటం ఏమిటని మనసును కలచి వేస్తుంది.

ఆదుకుంటున్న రామకూరు చారిటబుల్ ట్రస్ట్

మా రామకూరు గ్రామంలో ఆకలితో ఎవరు ఇబ్బంది పడకూడదు. అందరూ కడుపునిండా తినాలి. అంటూ దేవా కుటుంబ సభ్యుల ఆకలిని తీర్చేందుకు రామకూరు చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. గ్రామానికి చెందిన కొంతమంది ఎన్నారైలు గ్రామస్తుల సహకారంతో కొంత డబ్బును వసూలు చేసి దేవా పిల్లలకు ఆహారపరంగా ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. వారికి ఆహారంతో పాటు బట్టలు, ఇతరత్రా సౌకర్యాలు చూసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆసుపత్రిలో కోమాలో ఉన్న దేవి ఆరోగ్యంతో తిరిగి వచ్చిన తర్వాత పిల్లల భవిష్యత్తును గురించి కూడా ఆలోచించి ఒక నిర్ణయం చేస్తామని ట్రస్టుకు చెందిన సభ్యులు ఒకరు "ప్రజాశక్తి"కి తెలిపారు.

చెల్లెల్లు, తమ్ముళ్లతో అక్క లక్ష్మి.

సమావేశంలో మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు

అరాచక ప్రభుత్వాన్ని పంపేద్దాం

మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి - చీరాల

రానున్న ఎన్నికల్లో సైకో, అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపిద్దామని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లరావు అన్నారు. ఈ నెల 17న ఇంకొల్లులో నిర్వహించే చంద్రబాబు కదిలిరా బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని అన్నారు. రాష్టం అట్టడుగు స్థాయికి పడిపోయిందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధిపదంలో నడవాలంటే చంద్రబాబు నాయకత్వం, ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, నాసిక వీరభద్రయ్య, మామిడిపాక హరిప్రసాద్, షేక్ సుభాని, డేటా నాగేశ్వరరావు, గజవల్లి శ్రీనివాసరావు, బొగ్గుల పార్థసారథి, గంజి పురుషోత్తం, సిద్ది బుచ్చేశ్వరరావు, పులిమి శివకుమార్, కారంపూడి పద్మిని, రావూరు బాలాజీ, నక్కల రమణారావు, గంజి పురుషోత్తం, షేక్ యాసిన్, షేక్ మొహిద్దిన్, కొమ్మన బోయిన రజిని, బుర్ర కవిత పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీపై అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఇంజినీరింగ్ కాలేజీలో బిటెక్ విద్యార్థులకు నేషనల్ డిజిటల్ లైబ్రరి ఆఫ్ ఇండియాపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. సాంకేతికతపై అవగాహన అవసరమని అన్నారు. కార్యక్రమాన్ని ఖరగ్‌పూర్ ఐఐటికి చెందిన సుమన్ పంజా నిర్వహించినట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీశ్ బాబు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

రైతు, కార్మిక సమస్యలపై నేడు జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు ఉమ్మడిగా విజ్ఞప్తి చేశారు. స్థానిక సుందరయ్య భవన్ లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మూడు నల్లచట్టాలను రద్దుచేయాలని కోరారు. పంటలకు కనీస మద్దత్తు ధర కల్పించాలని అన్నారు. స్వామినాథన్ కమీషన్ ప్రతిపాదనలు అమలు చేయాలని అన్నారు. 16నెలలు పాటు రైతులు ఢిల్లీలో సాగించిన సుదీర్ఘ పోరాటంలో 750మంది పైబడి రైతులు మృతి చెందారని అన్నారు. కేంధ్రప్రభుత్వ చర్యలకు నిరసనగా అఖిల పక్ష రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఉమ్మడిగా తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌కు సిపిఎం, సిపిఐ పూర్తి మద్దత్తు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రైతులు, కార్మికుల ప్రత్యక్షంగా గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, సిపిఐ కార్యదర్శి కెఎల్‌డి ప్రసాద్, బి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు, సిపిఐఎంఎల్ ఫైవ్ స్టార్ నాయకులు షేక్ బాబులు తెలిపారు. బంద్‌లో లారీలు, కార్లు, ఆటో కార్మీకులు, రైతులు, వ్యాపారులు పాల్గొనాలని కోరారు.

సమ్మె కరపత్రాలు అందిస్తున్న బత్తుల హనుమంతరావు

మార్టూరు రూరల్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు కోరారు. ఎన్నికల నాటి హామీలను విస్మరించిన బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రచార కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు పాల్గొన్నారు.

ఎఆర్‌ఎం స్కూల్ విద్యార్థికి అవార్డు

ప్రజాశక్తి - చీరాల

ఇన్‌స్పైర్ అవార్డుకు పేరాల ఎఆర్‌ఎం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శవనం మోహన సూర్య అంజని ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బి సాల్మన్ రాజు మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి ఇన్‌స్పైర్ మనక్ ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగా అంజని ప్రదర్శించిన ఎటీఎం తెఫ్ట్ అలారం అనే ప్రాజెక్టుకు రూ. 10వేల నగదు పారితోషికం ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ ఉపాధ్యాయులు యన్నం యలమందేశ్వరరావు, పవని భాను చంద్ర మూర్తిలను అభినందించారు. కార్యక్రమంలో కె రాజేంద్ర ప్రసాద్, వై గాంధీ, జి బాలశంకరరావు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం సాల్మన్

గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరిస్తున్న సందిరెడ్డి

పాఠశాలకు గ్రంథాల బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల, గ్రంథాలయానికి గుండ్లకమ్మ రాజకీయ, సామాజిక మాసపత్రిక ఎడిటర్ సందిరెడ్డి కొండలరావు పద్మశ్రీ ఐవి సుబ్బారావు స్మారక కమిటీ ప్రచురణ పుస్తకాలు వెలుగు పూలు, వెలుతురు తోవలు, వెలుగు దివ్వెలు, ఒక నేల అనేక ఆకాశాలు, గుండ్లకమ్మ ద్విదశాబ్ది వేడుకల ప్రత్యేక సంచికను ఇంచార్జి హెచ్‌ఎం కోవి శ్రీనివాసరావుకు గురువారం అందజేశారు. ఈ పుస్తకాల ద్వారా సమాజానికి సేవలందించిన ఎందరో ప్రముఖుల జీవిత విశేషాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు దామ నాగేశ్వరరావు, పోతినేని శంకర్రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

శిబిరంలో మాట్లాడుతున్న ఎంవిఐ బి రామకృష్ణారెడ్డి

ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - చీరాల

డ్రైవర్లు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, వారి ఆరోగ్యంతో సురక్ష ప్రయాణం సాధ్యమవుతుందని జిల్లా రవాణ అధికారి ఆర్ సురేష్ అన్నారు. 35వ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ, లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో నేత్ర, వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ అమృతపాణి కంటి పరీక్షలు చేశారు. డ్రైవర్లకు కంటి చూపు సమస్యలపై అవగాహన కల్పించారు. అదే విధంగా డాక్టర్ శ్వేతా ఇతర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారి బి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లకు నేత్ర వైద్య పరీక్షలు రహదారి భద్రత మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. డ్రైవర్లు అందరూ అనారోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించకుండ వైద్యులను సంప్రదించాలని అన్నారు. శిబిరంలో 400పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు బి కిషోర్, డాక్టర్ నరేంద్ర, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గవిని మురళి, సెక్రటరీ కె రాంబాబు పాల్గొన్నారు.

సేవాదళ్ సెక్రటరీగా గంగాధరరావు

ప్రజాశక్తి - చీరాల

వైసిపి అధ్యక్షులు, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి సేవల విభాగ కమిటీ నూతనంగా రాష్ట్రంలో గురువారం నియమించారు. బాపట్ల జిల్లా వైసీపీ సేవాదళ్ విభాగ కమిటీ కార్యదర్శిగా చీరాలకు చెందిన గోలి గంగా ధరరావును నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా గోలి గంగాధరరావు మాట్లాడుతూ తనను జిల్లా సెక్రటరీగా నియమించడం పట్ల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తికి, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేస్తానని అన్నారు. తనపై ఉంచిన బాధ్యతలను నిర్వర్తిస్తానని అన్నారు.

గోలి గంగా ధరరావు

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

ప్రభుత్వ నిర్లక్ష్యానికి మూల్యం తప్పదు

- జెఎసి జిల్లా ఛైర్మన్ కె.శరత్‌బాబు
- కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి తగిన మూల్యం తప్పదని ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షులు, జెఎసి ఛైర్మన్ కె.శరత్ బాబు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఏపీ జేఏసీ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో సుమారుగా 500 మంది ఉద్యోగులతో నిరసన తెలియజేశారు. కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి పట్టణ సంఘ అధ్యకులు కె.మంజేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి నశించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత డిఎలు, సరెండర్ లీవులు, ఏపిజెఏలు, జీపిఎఫ్ రుణాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగులు వైద్య సదుపాయ కోసం ప్రతినెల జీతాల నుండి చందా రూపంలో ప్రభుత్వానికి జమ చేస్తున్నప్పటికి ఉద్యోగులకు వైద్య సదుపాయం అందటం లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల పట్ల వహిస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. శుక్రవారం రిమ్స్ ఆసుపత్రి క దగ్గర ఉద్యోగులతో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమానికి ఒంగోలు తాలూకాలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లందరూ హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్జీవో సంఘ జిల్లా కోశాధికారి శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు కిషోర్ పట్టణ కార్యదర్శి షరీఫ్, రాష్ట్ర మహిళా కన్వీనర్ మాధవి, కోటేశ్వరమ్మ, ప్రసన్న, విజయ్ సునీల్, ఒంగోలు తాలూకాలోని వైద్య శాఖ, వ్యవసాయ శాఖ అడిట్ శాఖ, సర్వే శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, రోడ్లు, భవనాల శాఖ నుంచి ఆయా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నాయకత్వంలో సభ్యులు హాజరయ్యారు. నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులైన లక్ష్మీనారాయణ, అమ్మయ్య, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు సాగర్ రెడ్డి, పెన్షనర్ల సంఘ నాయకులు అంకిరెడ్డి పాల్గొని మద్దతు తెలియజేశారు.

నేడు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం శుక్రవారం ఉదయం 11.30 గంటలకు కార్పొరేషన్ కార్యాలయం లోని కౌన్సిల్ హాలులో మేయర్ గంగాడ సుజాత అధ్యక్షత జరుగుతోందని మేనేజర్ పి.శ్రీహరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గానూ బడ్జెట్ అంచనాలు కౌన్సిల్ ఆమోదం కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

స్టాండింగ్ కమిటీ సమావేశం

ఒంగోలు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటి సమావేశం గురువారం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ

మాట్లాడుతున్న మేయర్ సుజాత

సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఆమోదయోగ్యమైన అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశంలో కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ రహంత్ జానీ, స్టాండింగ కమిటి సభ్యులు శాండిల్యా, కండె స్వాతి, నూకతోటి మస్తానమ్మ, షేక్ ఫాతిమాభి, వెన్నపూస కుమారి, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే సామాజిక ప్రగతి

ఘనంగా గెలీలియో జయంతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సైన్స్‌తోనే సామాజిక ప్రగతి ఏర్పడుతుందని జాను డి- సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నూక తోటి రవికుమార్ పేర్కొన్నారు. టెలిస్కోప్ కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త గెలీలియో జయంతిని ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని జూపిటర్ హైస్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ ఏ. వంశీకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ సైన్స్ ద్వారానే సమాజం అభివృద్ధి చెందిందని, విద్యార్థులలో శాస్త్రియ ఆలోచన ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి. భార్గవి, ఉపాధ్యాయులు డి శ్రీనివాసరావు, ఎస్కె సఫియా బేగం, ఎస్కె ఖాసింబి, పి ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

ఓటు వేయటం ప్రతి పౌరుడి బాధ్యత

- ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలి
- విద్యార్థులకు కలెక్టర్ దినేష్‌కుమార్ దిశానిర్దేశం

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యతని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో 'సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్' (స్వీప్) లో భాగంగా జిల్లా లోని ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కో ఆర్డినేటర్స్, క్యాంపస్ అంబాసిడర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచం లోనే భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ అతి పెద్దదని, ఇంత పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధ మని తెలిపారు. ప్రజలు ఎటువంటి ప్రలో భాలకు లొంగకుండా వారి ఓటు హక్కును విని యోగించుకుని ఉత్తమ నాయకత్వాన్ని ఎన్ను కోవాలన్నారు. ఓటుహక్కు వినియోగించు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, తమ హక్కు లతో పాటు బాధ్యతలు కూడా తెలుసుకోవాల న్నారు. గతంలో ఎన్నికలలో తక్కువ శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకునేవారని తెలిపారు. నేడు ఎన్నికల సంఘం విస్తతం గా ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు నమోదు కార్యక్ర మాలు ముమ్మరంగా చేపట్టడంతో ఓటరు నమోదుతో పాటు పోలింగ్ శాతం మెరుగైె నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్ కి రాలేని, కదలలేని పరిస్థితి లో ఉన్న వద్ధులు, వికలాంగులు వారి ఇంటి వద్దే తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అవకాశం కల్పిస్తూ ఎన్నికల కమిషన్ కొత్తగా నిర్ణయం తీసుకున్నదన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలోని ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్‌కు, కో ఆర్డినేటర్స్‌కు, క్యాంపస్ అంబాసిడర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న క్యాంపస్ అంబాసిడర్లు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు సమాజంలో ఉన్న మరికొంత మందికి తెలియచేసి ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించడంలో భాగస్వాములు కావాలన్నారు. ఓటర్లు వారి అభీష్టంమేరకు ప్రశాంతంగా, సజావుగా తమ ఓటుహక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల భాగస్వామ్యం స్వీప్ కార్యక్రమాల్లో ఎంతో అవసరమని, వారి ద్వారా అన్ని ప్రాంతాలకు సంబంధిత సమాచారం చేరే అవకాశం వుంటుందన్నారు. స్వీప్ నోడల్ అధికారులు మెప్మా పీడీ రవి, డ్రగ్స్ కంట్రోల్ ఏడీ జ్యోతి, నాగేశ్వరరావు, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న క్యాంపస్ అంబాసిడర్లుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, ఓటు ప్రాధాన్యతను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర, ట్రిబుల్ ఐటి ఓఎస్‌డి డాక్టర్ నారపరెడ్డి ప్రసంగించారు.

త్వరలో టిడిపిలో చేరుతున్నాం..

చంద్రబాబును కలిసిన 'బాచిన'

ప్రజాశక్తి-అద్దంకి

మంచి రోజు చూసుకొని మా అను చరులతో కలిసి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు అద్దంకి మాజీ ఎమ్మెల్యే, వైసిపి సీనియర్ నాయకులు బాచిన చెంచుగరటయ్య, రాష్ట్ర శాప్‌నెట్ ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ పూర్వ ఇన్‌ఛార్జి బాచిన కష్ణచైతన్య తెలిపారు. వీరిద్దరూ గురువారం ఉండవల్లిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసం లో చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా గరటయ్య మాట్లాడుతూ సొంత గూటికి చేర డం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన గత కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తున్నామని తెలిపారు. కొన్ని కార ణాల కారణంగా పార్టీని వీడాల్సి వచ్చింద న్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కాపాడాలంటే తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు. పదవులు, ఉన్నా లేకున్నా తమ కుటుంబం ప్రజాసేవకి అంకితమైనట్లు తెలిపారు.

యోగాపై అవగాహన పెంపునకు కృషి

- నేడు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో మహా సూర్యవందనం
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

మహా సూర్యవందనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదు, యోగా పట్ల అవగాహన పెంపొందించడంలో భాగంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సుమారు 3 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో మహా సూర్య వందనం పటిష్టంగా చేపడుతు న్నట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా ఎస్.పి పరమేశ్వరరెడ్డితో కలసి ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ప్రణవ్ సంకల్ప యోగా సమితి వ్యవస్థాపకులు శ్రీనివాస్ ఆద్వర్యంలో నిర్వహించనున్న మహా సూర్యవందనం కార్యక్రమ ముందస్తు ఏర్పాట్ల ను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు ఆదేశాలిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్ర మానికి హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు క్రమపద్ధతిలో సూర్య నమస్కారాలు చేసేలా ఏర్పాటు చేయా లన్నారు. హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, భోజన వసతికి పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమం జరిగే రోజున వైద్య సిబ్బందితో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌ను సిద్ధంగా వుంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల సదుపాయాలు ఏర్పాటుచేయాలని అధికారు లకు సూచించారు. మహా సూర్య వందనం కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదులో భాగంగా విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించడం, దీంతో కలిగే ప్రయోజనాలు తెలియచేయటం లక్ష్యమ న్నారు. మహా సూర్య వందనం కార్యక్రమంలో హాజరయ్యే పిల్లలు 108 సార్లు సూర్య నమస్కారాలు చేస్తారని, అందుకనుగుణంగా గత 9 నెలల నుండి యోగ గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు శిక్షణ ఇచ్చామన్నారు. వారిలో ఫిట్‌నెస్ సాధించి ముందుకు వచ్చిన విద్యార్థులతో మాత్రమే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. 108 సార్లు సూర్య నమస్కారాలు చేయాలంటే సుమారు ఒక గంట 40 నిమిషాల సమయం పడుతుందన్నారు. 4 మండలాల నుండి 39 ప్రభుత్వ స్కూల్స్ కు చెందిన సుమారు 3 వేల మంది విద్యార్థులు ఈ సూర్య నమస్కారాల కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ విద్యార్థులకు, ప్రజలకు మంచి ప్రేరణగా నిలుస్తుందన్నారు. కలెక్టర్ వెంట అదనపు ఎస్‌పి కె.నాగేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర, డిటిసి ఆర్. సుశీల, సెట్నల్ మేనేజర్ శ్రీ శ్రీమన్నారాయణ, యోగా గురువు శ్రీనివాస్ ఉన్నారు.